ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం
జిల్లా వార్తలు
8
బుధవారం 7 ఆగస్టు 2024



చిన్నారుల మోమున చిరునవ్వులు



పాఠశాలలకు వెళ్లాల్సిన పిల్లలు కార్ఖానాల బాట పడుతున్నారు. బాధ్యతలూ మీదేసుకుంటున్నారు. చిన్నారులను కుటుంబ పరిస్థితులు.. ఆర్థిక ఇబ్బందులు పనుల వైపు మళ్లిస్తున్నాయి. బాలల భవిష్యత్తు మసకబారకుండా ప్రభుత్వం యేటా జూలైలో ఆపరేషన్ ముస్కాన్, జనవరిలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాల ద్వారా చర్యలు చేపడుతోంది.

- జిల్లాలో ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్
- యేటా రెండు సార్లు తనిఖీలు
- డ్రాప్ అవుట్, బాల కార్మికులకు విముక్తి
- ఈ ఏడాది 129 మంది గుర్తింపు

ఆసిఫాబాద్, ఆగస్టు 6: రాష్ట్ర ప్రభుత్వం బడికి దూరమై పిల్లలను, అనాథ పిల్లలను, బాల కార్మికులను గుర్తించేందుకు ఏడాది రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో తనిఖీ కార్యక్రమాలు చేపడుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బడి బయట పిల్లలు ఉండకుండా చూడడం, వీధి బాలలు లేకుండా చేయడం, పరిశ్రమల్లో బాల్యంను బంధించకుండా చేయడం, భిక్షాటన చేసే బాలలు లేకుండా చూడడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది. దీనిలో భాగంగానే మహిళా శిశు సంక్షేమ, పోలీసులు, లేబర్ అధికారులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసింది. బృందం సభ్యులు ఏడాదిలో రెండు సార్లు అన్ని పారిశ్రామిక ప్రాంతాలు, దుకాణాలు వంటి వాటిని తనిఖీ చేసి ఇలాంటి పిల్లలను గుర్తించి వారి తల్లి దండ్రులకు గుర్తించడం, పునరావాసం కల్పించడం, పాఠశాలలో చేర్పించడం వంటివి జరుగుతోంది.

2014 నుంచి..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక 2014లో మొట్ట మొదటి సారిగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్ పేరుతో జూలై 1 నుంచి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ పేరుతో కార్యక్రమాలను చేపడుతోంది. కాగా 2016 అక్టోబరే 11న కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏర్పడింది. దీంతో 2017 జనవరి నుంచి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ ఏడాది జనవరి1 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్, జూలై 1 నుంచి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అధికారులు పూర్తి చేశారు. ఈ ఏడాది జిల్లాలో పదో విడతగా ఈ కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించారు. జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ రెండు డివిజన్లలో మొత్తం 129మంది బాల బాలికలను గుర్తించారు. జిల్లా వ్యాప్తంగా రెండు డివిజన్లలో చూసుకుంటే 114 మంది బాలురు, 15 బాలికను గుర్తించామని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో గుర్తించిన వారిని పాఠశాలల్లో చేర్పించడంతో పాటు వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు అధికారులు చెబుతు న్నారు. కాగా బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే జూనైల్ జస్టిస్ యాక్ట్ 2015 సెక్షన్ 79 ప్రకారం కేసులు నమోదు చేస్తామని అధికారులు చెబుతున్నారు.

టోల్‌ఫ్రీ నంబర్లకు సమాచారం..

చిన్నారులు ఎవరైనా పనులు చేస్తున్నట్లు కనిపిస్తే వారిని సంరక్షించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. 1098, 100 టోల్‌ఫ్రీ నంబర్లకు సమాచారం ఇచ్చి ప్రతి ఒక్కరూ సహకరించాలని బాలల సంరక్షణ విభాగం కోరుతోంది. చిన్నారులు పనిచేస్తున్నట్లు కనిపిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వాలి. అధికారులు అక్కడికి చేరుకుని విచారణ అనంతరం చిన్నారులను సంరక్షణ కేంద్రానికి తరలిస్తారు. లేదంటే వారి తల్లిదండ్రులకు అప్పగిస్తారు.

బాలలను పనిలో పెట్టుకోవద్దు..
- మహేష్, జిల్లా బాలల సంరక్షణాధికారి

ఎట్టి పరిస్థితుల్లోను బాలలను పనిలో పెట్టుకోవద్దు. పనిలో పెట్టుకున్నట్లయితే యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. తల్లిదండ్రులు సైతం బాల బాలికలను బడికి పంపించాలి. బాల్యాన్ని బందీ చేయడానికి ఎవరు ప్రయత్నించినా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. బాల్య వివాహాలు నేరం. బాల్యం వివాహం చేస్తే తల్లిదండ్రులపైనే కాకుండా ప్రోత్సహించిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తాం.



సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్ వెంకటేష్ దోత్రే



గ్రామాల్లో పర్యటిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

వాంకిడి, ఆగస్టు 6: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. వాంకిడి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారవం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతిగౌడ్‌తో కలిసి హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్, ఎంపీడీవో నస్రుల్లాఖాన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

- మాదకద్రవ్యాలను అరికట్టాలి

ఆసిఫాబాద్, ఆగస్టు 6: జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణాను అరికట్టాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో మంగళవారం అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, ఆర్‌డీవోలు లోకేశ్వర్‌రావు, సురేష్‌తో కలిసి మాదకద్రవ్యాల నియంత్రణపై వైద్య, పోలీసు, వ్యవసాయ, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, నియంత్రణలో భాగంగా విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిలువ ఉన్నట్లయితే వెంటనే డయల్ 100, హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నంబరు 14446కి సమాచారం అందించాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో తుకారాంభట్, జిల్లా సంక్షేమాధికారి భాస్కర్ పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవాళి మనుగడ



కెరమెరిలో మొక్కలు నాటుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

కెరమెరి, ఆగస్టు 6: మొక్కలతోనే మానవళి మనుగడ సాధ్యమవుతుంది అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండలంలోని మోడి, ఝరి గ్రామంలో చేపడుతున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాల్లో మంగళవారం ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఝరి గ్రామంలోని ఉర్దు మీడియం పాఠశాల, మోడి ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు 10 మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. జోడేగాట్, బాబేఝరి గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో జడ్పీ డిప్యూటీ సీఈఓ పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ దత్తారావు, డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్, ఎంపీడీవో అంజద్‌పాషా, ఎంఎస్‌వో ప్రకాష్, ఏవో గోపికాంత్, ఏపీవో మల్లయ్య, ఏపీఎం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: పట్టణంలో మంగళవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని అన్నీ వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జైనూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాల ఆవ రణలో మంగళవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డీఆర్‌డీవో పీడీ బానోత్ దత్తారావ్ మొక్కలు నాటారు. అనంతరం డంపింగ్ యార్డును పరిశీలించి శ్రమదానంలో పాల్గొన్నారు. పదో తరగతి విద్యార్థులను పలు ప్రశలు అడిగారు. ఐకేపీ కార్యాలయం ఆవరణంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. జామ్ని, భూసిమెట్ట గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. కార్యక్రమంలో డీఎల్పీవో ఉమర్ హుస్సేన్, ఎంపీవో మోహన్, ఇన్‌చార్జి ఈవో ఆనంద్‌రావ్, ఈంఎపీవో నగేష్, ఏపీఎం సుజాత, ఈసీ అంకుష్ హెచ్‌ఎం మధుకర్, టెక్నికల్ అసిస్టెంట్లు గులాబ్‌సింగ్, రాజలింగు, ఆత్మారాం తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు: మండలంలో పచ్చదనం- స్వచ్ఛదనం కార్యక్రమం కొనసాగుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గౌరి వంకర్, డీటీ బీమ్లానాయక్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

వాంకిడి, ఆగస్టు 6: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్ఈవో రవిదాస్ అన్నారు. లక్మీపూర్ గ్రామంలో మంగళవారం ఇంటింటికి వెళ్లి తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి సోనం, ఏఎన్‌ఎం పుష్ప, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పులి దాడిలో ఆవు మృతి

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 6: మండలంలోని వట్టివాగు ప్రాజెక్టు కాలనీ ప్రాంతంలో మంగళవారం పులి దాడి లో ఆవు మృతి చెందింది. గోవింద్‌పూర్ పరిసర ప్రాంతా ల్లో సోమవారం పులి అడుగులను గుర్తించిన అధికారులు అంకుసాపూర్ వైపు తిరిగి వెళ్లిందని బావించినప్పటికీ అది పెద్దవాగు నుంచి ఎర్రగుట్టవైపు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆవుపై దాడి చేసిందన్న విషయం తెలియగానే ఆసిఫాబాద్ ఎఫ్‌ఆర్వో గోవింద్‌సింగ్ సర్దార్, రెబ్బెన ఇన్‌చార్జి ఎఫ్‌ఆర్వో శ్రీధర్‌చారి, ఆసిఫాబాద్ డిప్యూటీ రేంజర్ యోగేష్ సిబ్బంది ఎనిమల్ ట్రాకర్లతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అక్కడ కెమెరాలు అమర్చినట్లు తెలిసింది. ఆవు యాజమాని జోంగర్‌గూడకు చెందిన కొట్నాక నాందేవ్‌కు రూ. 5వేలు తక్షణ సహాయం కింద అందజేశారు. సోమవారం జిల్లా కేంద్రానికి సమీపంలో కనిపించిన పులి తిరిగి అంకుసాపూర్ వైపు వెళ్లినట్లు బావించినప్పటికి ఆవు మృతి చెందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే సరిహద్దు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు రాత్రి వేళ ప్రజలు తిరగకూడదని సూచించారు.

హామీలు అమలు చేయాలి

రెబ్బెన, ఆగస్టు 6: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ జిల్లా అధికారి ప్రతినిధి అంజనేయులు గౌడ్ కోరారు. ఎస్సీ డిక్లేరేషన్ వెంటనే అమలు చేసి నిధులు కేటాయించాలని మంగళవారం తహసీల్దార్ రాంమోహన్ రావుకు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ దళిత మోర్చా అధ్యక్షుడు డొంగ్రీ నందకిషోర్ మాట్లాడుతూ ఎస్సీ డిక్లెరేషన్‌కు వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా హామీలు అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, రెబ్బెన పట్టణ అధ్యక్షులు పసుపులేటి మల్లేష్, సచిన్ జైశ్వాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆగర్‌గూడలో కూలిన ఇంటి గోడ

పెంచికలపేట, ఆగస్టు 6: మండలంలోని ఆగర్‌గూడ గ్రామంలో ఇంటి గోడ కూలింది. గ్రామానికి చెందిన సుశీల ఇంటి గోడ సోమవారం రాత్రి కూలిపోయింది. కూలిన గోడ అవతలి భాగంలో పడడంతో ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరారు.

గద్దర్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళి

వాంకిడి, ఆగస్టు 6: వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గద్దర్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు సుధాకర్, నారాయణ, ప్రశాంత్, అనీల్, గణేష్, దాదాజీ, పెంటు, రమేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నిధుల కేటాయింపుపై హర్షం

ఆసిఫాబాద్ రూరల్, ఆగస్టు 6: స్కూల్ ఫెసిలిటీ మెయింటెనెన్స్ గ్రాంట్ పేరుతో పాఠశాలల్లో పారిశుధ్యం నిర్వహించడానికి, మొక్కల సంరక్షణకు విద్యార్థుల సంఖ్య ప్రకారం. రూ.3 నుంచి రూ.20 వేల వరకు నిధులు కేటాయించడంపై టీఎస్‌యూటీఎఫ్ నాయకులు శాంతికుమారి, ఇందురావు మంగళవారం ఒక ప్రకటలో హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని వారు తెలిపారు.

లభించని యువకుడి ఆచూకీ

తిర్యాణి, ఆగస్టు 6: తిర్యాణి మండలంలోని గుండాజల పాతంలో సోమవారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని రమేశ్‌నగర్‌కు చెందిన యువకుడు రిషి ఆదిత్య సోమవారం గల్లంతు కాగా మంగళవారం కూడా ఆచూకీ లభించలేదు. తహసీల్దార్ సునీల్‌కుమార్, ఆర్ఐ మోహన్, ఎస్సై రమేశ్ తమ సిబ్బంది, గ్రామస్థులతో కలిసి గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టినా ఫలితం లేకుండా పోయిందని అధికారులు తెలిపారు.

దీక్షలు స్వీకరణ

ఆసిఫాబాద్, ఆగస్టు 6: పవిత్ర శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు హనుమాన్ అర్థమండల దీక్షలను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు ఒజ్జల శిరీష్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, రుద్రాభిషకం, స్వామి వారికి మన్యసూక్తసహిత అభిషేకం, మంగళహారతి, మహామంత్ర పుష్పం నిర్వహించి అనంతరం స్వాములకు మాలధార చేశారు. దీక్ష సమయంలో స్వాములు పాటించాల్సిన నియమ నిబంధనలను అర్చకులు వివరించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిదులు వివేక్, రమేష్, నారాయణమూర్తి, మధు, లక్ష్మణమూర్తి, రాధాకృష్ణచారి, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.



మురళీగూడ నుంచి బురదలో నడుచుకుంటూ వస్తున్న గర్భిణులు

ఐదు కిలోమీటర్లు బురదలో నడిచిన గర్భిణులు

పెంచికలపేట, ఆగస్టు 6: పెంచకలపేట మండలంలోని మురళీగూడ, జిల్లెడ గ్రామానికి చెందిన ఏడుగురు గర్భిణులు రోడ్డు సౌకర్యం లేక పోవడంతో ఐదు కిలోమీటర్లు బురదలో నడుస్తూ ఆస్పత్రికి చేరుకున్నారు. మంగళవారం నెలవారి చెకప్ కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లడానికి బయటుదేరారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రధాన రహదారి కోతకు గురై దెబ్బతినడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో చేసేదేమి లేక వర్షంలో... జారుతున్న బురదలో ఐదు కిలో మీటర్లు అవస్థలు పడుతూ నడుచుకుంటూ వెళ్లారు. ఆ తరువాత బొలేరో వాహనంలో కొంత దూరం ప్రయాణించారు. కొంత మంది 102 అమ్మఒడి వాహనంలో, మరికొంత మంది గర్భిణులు బొలేరో వాహనంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

దారి కష్టాలు దాటేదెప్పుడు..?

- ఆస్పత్రికి వెళ్లేందుకు గర్భిణుల అవస్థలు - కిలోమీటర్ల దూరం బురదలో నడక

ఓ వైపు నాలుగు, ఆరు వరుసల రహదారులు, సెంట్రల్ లైటింగ్‌తో పట్టణాలు, పెద్ద గ్రామాలు తళుక్కుమని మెరిసిపోతున్నాయి. మరో వైపు మారుమూల గ్రామాల్లో ప్రజలు వాగులు, ఒర్రెలు దాటలేక, సక్రమమైన రోడ్లులేక అవస్థలు పడుతున్నారు. బుదమయంగా మారిన రోడ్లపై కిలో మీటర్లు కాలి నడకన వెళుతూ ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణులు, అనారోగ్యానికి గురైన వ్యక్తులను ఆస్పత్రులకు తరలించేందుకు కుటుంబ సభ్యులకు యాతన తప్పడం లేదు. మారుమూలన, దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఉన్న ప్రజల 'దారి కష్టాలను' దాటించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బండరాళ్లపై నడుచుకుంటూ వెళ్తున్న గర్భిణి



బురదలో నడుచుకుంటూ వెళ్తున్న గ్రామస్థులు

ఇదిగో బురద..

చింతలమానేపల్లి: బురదలో కాలినడకన అవస్థలు పడు తున్న వీరిది చింతలమానేపల్లి మండలంలో డబ్బా బారె గూడ గ్రామం. వీరికి రోడ్డు సౌకర్యం లేక ఎల్లప్పుడూ ఇలానే అవస్థ లు పడుతారు. బారె గూడలో 160 కుటుంబాలు నివసిస్తున్నాయి. చిరువర్షానికే రోడ్డు బురదమయంగా మారడంతో కాలినడక కూడా వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

నిండు గర్భిణికి ..

కెరమెరి: మండల కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో, గ్రామ పంచాయతీ కేంద్రమైన కేలి(బి) గ్రామానికి ఐదు కిలో మీటర్ల దూరంలో పరస్వాడ గ్రామం ఉంది. ఈ గ్రామానికి చెందిన గర్భిణి రాథోడ్ కల్పన మంగళవారం పురిటి నొప్పులు అధికమయ్యాయి. దీంతో గ్రామానికి సరైన రోడ్డు లేక పోవడంతో కేలి(బి) గ్రామం వరకు ఐదు కిలో మీటర్లు నడువాల్సి వచ్చింది. ఎత్తైన గుట్టలు, రాళ్ల దారి గుండా, ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైన రోడ్డుపై ఇబ్బందులు పడుతూ కుటుంబీకులు, గ్రామస్థుల సహకారంతో కేలి(బి) గ్రామం వరకు నడుచుకుంటూ చేరుకుంది. అక్కడి నుంచి ఆటోలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. ఆస్పత్రికి చేరుకున్న కొద్ది సేపటికి ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది.



బొగ్గు బావుల వేలం పాటను విరమించుకోవాలి

మందమర్రిటౌన్, ఆగస్టు 6: కేంద్ర ప్రభుత్వం బొగ్గు బావుల వేలం పాటలను వెంటనే విరమించుకోవాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ తెలిపారు. ఏరియాలోని కేకే 5 గనిని మంగళవారం సందర్శించి కార్మికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు తమపై నమ్మకం పెట్టుకుని గుర్తింపు సంఘంగా ఎన్నుకున్నారన్నారు. సింగరేణి కార్మికులకు గుదిబండగా మారిన ఇన్‌కంటాక్స్‌ను యాజమాన్యమే చెల్లించాలన్నారు. గనులకు వెళ్లే రోడ్లు గుంతలు పడి ప్రమాదకరంగా ఉన్నాయని వాటికి మరమ్మతులు చేయించాలన్నారు. సీఎంపీఎఫ్ చిట్టీలు ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. బొగ్గు బావుల వేలం పాటలను విరమించుకోకపోతే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్ పాల్గొన్నారు.

ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి



మాట్లాడుతున్న జీఎం మనోహర్

కాసిపేట, ఆగస్టు 6: కార్మికులు, అధికారులు సమష్టికృషితోనే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని మందమర్రి జీఎం మనోహర్ అన్నారు. కాసిపేట 2వ గనిని మంగళవారం సందర్శించారు. జీఎం మాట్లాడుతూ ప్రతి కార్మికులు నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. పనిస్థలాల్లో రక్షణ చర్యలు పాటిస్తూ ఉత్పత్తి సాధించాలన్నారు. కాసిపేట 2వ గని జియోలాజికల్ పరిస్థితుల దృష్ట్యా భద్రత ఉత్పాదకతను మెరుగు పర్చడానికి ట్రాక్‌లైన్‌లు, జంక్షన్‌ల అభివృద్ధిపై అధికారులకు తెలియజేశారు. గని అభివృద్ధే ధ్యేయంగా కార్మికులు, అధికారులు ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో గ్రూపు ఏజెంటు రాందాస్, గని మేనేజర్ లక్ష్మీనారాయణ, ఇంజనీర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణతో కూడిన విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలి



మొక్కకు నీరు పోస్తున్న సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణరావు

జైపూర్, ఆగస్టు 6: ఎస్టీపీపీలో రక్షణతో కూడిన విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని సింగరేణి డైరెక్టర్ ఈఅండ్‌ఎం సత్యనారా యణరావు అన్నారు. ఎస్టీపీపీ ప్లాంట్‌ను మంగళవారం సందర్శించి యూనిట్ 2 క్యాపిటల్ ఓవరాలింగ్‌లో భాగంగా జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. బైలర్,టర్బైన్ విభాగాల్లో జరుగుతున్న పనులను పరిశీలించి తగిన సలహాలు, సూచనలు అందించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్లాంట్‌లో వీలైనంత త్వరగా విద్యుత్ ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకోవాలని సూచించారు. క్యాపిటల్ ఓవరాలింగ్ పనుల్లో పాల్గొంటున్న ఉద్యోగుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్‌లో హాలులో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్టీపీపీ పంచవటి వనంలో జరిగిన వృక్షోత్సవం కార్యక్ర మం లో పాల్గొని 20 మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ జీఎం శ్రీనివాసులు, అధికారులు జేఎన్ సింగ్, ప్రసాద్, రమణ, మదన్‌మోహన్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సత్యనారాయణ, ఠాకూర్ మోహన్‌సింగ్, సీఎంవోఏఐ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో జీఎంల బదిలీలు

శ్రీరాంపూర్, ఆగస్టు 6: సింగరేణిలో మంగళవారం పలువురు జీఎంల బదిలీలు జరిగాయి. కార్పొరేట్ (ఆర్‌అండ్‌డీ)లో జీఎంగా పనిచేస్తున్న సుభాని హైదరాబాద్ జీఎం(కో-ఆర్డినేషన్)గా, బెల్లంపల్లి జీఎంగా పనిచేస్తున్న డి రవిప్రసాద్ జీఎం (మార్కెటింగ్)గా, మందమర్రి జీఎంగా పనిచేస్తున్న ఎ మనోహర్ జీఎం (పర్యావరణం)గా, ఆర్‌జీ-1 జీఎంగా పనిచేస్తున్న సీహెచ్. శ్రీనివాస్ కార్పొరేట్ జీఎం(రక్షణ)గా బదిలీ అయ్యారు. హైదరాబాద్ జీఎం (మార్కెటింగ్)గా పనిచేస్తున్న జి. దేవేందర్ మందమర్రి జీఎంగా, కార్పొరేట్ జీఎం(బీడీ) జీఎంగా పనిచేస్తున్న సుశాంత సాహా కొత్తగూడెం రీజియన్ జీఎం(క్యూఎం)గా, మణుగూరు జీఎంగా పనిచేస్తున్న డి లలిత్ కుమార్ ఆర్‌జీ-1 జీఎంగా బదిలీ అయ్యారు. జీడీకే-1 గ్రూప్ ఏజెంట్‌గా పనిచేస్తున్న భానోతు సైదులు(అదనపు జీఎం) కార్పొరేట్ జీఎం(ఆర్ అండ్‌డి)గా, ఐకె-1 గ్రూప్ ఏజెంట్‌గా పనిచేస్తున్న ఎం. శ్రీనివాస్(అదనపు జీఎం) బెల్లంపల్లి జీఎం(ఆర్ అండ్‌డీ)గా బదిలీ అయ్యారు. జీఎం(సీపీ అండ్ పీ) జీఎంగా పనిచేస్తున్న జె రమేష్ కార్పొరేట్ జీఎం (బీడీ)గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారని జీఎం (పర్సనల్) ఈఈ అండ్ సీఎస్‌ఆర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కార్మికుల హక్కుల సాధనే లక్ష్యం



మాట్లాడుతున్న దేవి భూమయ్య

మందమర్రిటౌన్, ఆగస్టు 6 : కార్మికుల హక్కుల సాధనే తమ యూనియన్ లక్ష్యమని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ అన్నారు. ఏరియాలోని కేకే 5 గనిపై మంగళవారం వారు మాట్లాడుతూ యేటా యాజమాన్యం నిర్ధేశించిన ఉత్పత్తిని అధిగమిస్తూ వేల కోట్ల రూపాయలను కార్మికులు ఆర్జించి పెడుతు న్నారన్నారు. కార్మికులకు ఇన్‌కంటాక్స్ పెనుభారంగా మారిందన్నారు. ఇప్పటికైనా యాజమాన్యమే ఇన్‌కంటాక్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉత్పత్తికి సంబంధించి నాణ్యమైన పరికరాలు అందించాలని సూచించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతున్నామన్నారు. గుర్తింపు సంఘం కార్మికులకు చేసిందేమి లేదన్నారు. కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాలుగు బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలని ముఖ్యమంత్రికి వివరించారని తెలిపారు. సమావేశంలో పుల్లూరి లక్ష్మణ్, రాజేందర్, సాగర్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- కాంగ్రెస్ నాయకుడు బండి సదానందంయాదవ్

మందమర్రిటౌన్, ఆగస్టు 6: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, దీన్ని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ పార్టీ లేనిపోని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు బండి సదానందంయాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుంభకోణాలకు పాల్పడితే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకట స్వామి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వహిస్తేనే గుర్తింపు

దండేపల్లి, ఆగస్టు 6: విధులు సక్రమంగా నిర్వహిస్తేనే సమాజంలో గుర్తింపు వస్తుందని, ఆదిశగా ఆలయ సిబ్బంది కృషి చేయాలని గూడెం ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ అన్నారు. గూడెం సత్యనారాయణస్వామి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై మంచిర్యాల విశ్వనాథ ఆలయానికి వెళ్తున్న రాసబత్తుల అంజన్నను మంగళవారం ఆలయ అధికారులు, అర్చకులు పూలమాల శాలువతో ఘనంగా సత్కరించారు. కాగా మంచిర్యాల విశ్వనాథ ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించిన ప్రతాప్‌సింగ్ బదిలీపై గూడెం సత్యనారాయణస్వామి ఆలయానికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

దండేపల్లి, ఆగస్టు 6: మండలంలోని ఊట్ల ఆటవీ ప్రాంతంలో నిల్వ ఉంచి తరలించేందుకు సిద్ధంగా ఉన్న అక్రమ కలపను సోమవారం రాత్రి తమ ఆటవీ సిబ్బంది పట్టుకున్నట్లు తాళ్లపేట ఆటవీ రెంజ్ అధికారి సుష్మారావు తెలిపారు. కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం గుండాల నుంచి తీసుకవచ్చిన కలపను అటవీ ప్రాంతంలో నిల్వ ఉంచారని సమాచారం మేరకు డిప్యూటి రెంజ్ అధికారి పోచమల్లు, ఎఫ్‌బీవో అనిల్‌కుమార్ తమ బేస్ క్యాంప్ సిబ్బంది మాటు వేసి నిల్వ ఉంచిన కలపను పట్టుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. దీని విలువ రూ. 7,622 విలువ ఉంటుందన్నారు. పట్టుకున్న కలుపను తాళ్ళపేట అటవీ రెంజ్ కార్యాలయానికి తరలించారు. సంబంధించిన డిప్యూటి రెంజ్ అధికారి పోచమల్లుకు తదుపరి విచారణకై అప్పగించారు.

ప్రైవేటు ఆసుపత్రిలో నవజాత శిశువు మృతి

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 6: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో గల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన 4 రోజుల నవజాత మగ శిశువు మంగళవారం మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం, చెగ్యాం గ్రామానికి చెందిన గడి కొప్పుల శ్రీలత-సురేష్ దంపతులకు శనివారం 11:30 గంటలకు మగ శిశు వు జన్మించింది. ఆ శిశువు ఉమ్మనీరు మింగడంతో ప్రక్కనే ఉన్న మరో ప్రైవేటు పిల్లల ఆసుపత్రిలో చేర్పించగా సోమవారం మధ్యాహ్నం వరకు శిశువుకు చికిత్సనందించి డిశార్జ్ చేయడంతో శిశువును తిరిగి తల్లి ప్రసవించిన ఆసుపత్రికి తరలించారు. మంగళవారం తెల్లవారుజాము వరకు బాగానే ఉన్న శిశువు ఒక్కసారిగా అపస్మారక స్థితికి వెళ్లి మృతి చెందింది. ఈ ఘటన పై సదరు ఆసుపత్రి వైద్యుడిని వివరణ కోరగా శిశువు మృత్యువాత పడటంలో తమ తప్పిదమేమీ లేదని, తమ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకురాగా చికిత్స చేసి డిశార్జ్ చేశామని, డిశార్జ్ అయిన 20 గంటల తర్వాత శిశువు మృతి చెందిందని, శిశువుకు పాలు పట్టించిన వెంటనే పడు కోబెట్టడం వల్ల ఆ పాలు శ్వాసనాలంలోకి వెళ్లి ఊపిరి ఆడక అపస్మారక స్థితికి వెళ్లి మృతి చెంది ఉంటుందని వైద్యుడు వివరణ ఇచ్చారు.

గాయపడ్డ హాస్టల్ వార్డెన్ మృతి

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 6: జిల్లా కేంద్రంలోని సాయి కుంట ప్రాంత వాసి, బీసీ హాస్టల్ వార్డెన్ కమ్మం శ్రీనివాస్ (42) అనే వ్యక్తి గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పట్టణ సీఐ తెలిపారు. శ్రీనివాస్ గోదావరిరోడ్‌లోని బీసీ హాస్టల్‌లో వా ర్డెన్‌గా పనిచేస్తున్నాడని, వారం రోజుల క్రితం హాస్టల్‌లో విధుల్లో ఉండగా బాత్‌రూమ్‌లో కాలు జారి కింద పడటంతో నుదుటన తీవ్ర గాయమైందని చెప్పారు. తనకు అయిన గాయానికి ఎలాంటి చికిత్స చేయించుకోలేదని, దీంతో ఆరోగ్యం బాగా క్షీణించిందని, కుటుంబసభ్యులు అతడని మంగళవారం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని సీఐ తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

హాస్టళ్లలో దోమల మందు పిచికారి

నెన్నెల, ఆగస్టు 6: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్, కస్తూర్బా పాఠశాల, చిత్తాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం దోమల నివారణ కోసం మందును పిచికారి చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మందు స్ప్రే చేస్తున్న ట్టు వైద్య శాఖ అధికారులు చెప్పారు. మందు ప్రభావంతో దోమలతో పాటు లార్వాలు కూడా నివారించబడతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెప్పారు. వ్యాధులు ప్రబలకుండా అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. అనారోగ్యం తలెత్తితే వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, ఏఎన్ఎం లావణ్య, సుశాంత్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌కు ఘన నివాళి

మందమర్రిటౌన్, ఆగస్టు 6: ప్రజాయుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతిని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కళాకారులు ఘనంగా నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి ప్రముఖ కవి, రచయిత సుందిళ్ల రాజయ్య, సాధనవేని ప్రభాకర్, రాకం సంతోష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో మంగళవారం గద్దర్ వర్ధంతి జరగగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.

కాసిపేట: ప్రజాయుద్ధ నౌక గద్దర్ వర్ధంతిని మంగళవారం ప్రజా సంఘాల నాయకులు కాసిపేట మండల కేంద్రంలో నిర్వహించారు. సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య, ప్రధానకార్యదర్శి కొమ్ముల‌బాపు పాల్గొన్నారు.

జన్నారం: జన్నారం మండల కేంద్రంలో మంగళవారం పీడీఎస్‌యూ నాయకులు గద్దర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ప్రభంజన్, కృష్ణ, అభినయ్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: మాల మహానాడు నాయకులు పట్టణంలోని రామాలయం అమరవీరుల స్థూపం వద్ద గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు పలిగిరి కనకరాజు, జిల్లా నాయకుడు మొగిలయ్య పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్: గద్దర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్టు హాలులోసింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజన్న, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రెడ్డి, డాక్టర్ నీలకంటేశ్వర్‌లు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవి


అగుమంచి రాణి

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 6: తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని జిల్లా కేంద్రంలోని ధర్మారాజు ఆసుపత్రి వైద్యురాలు అగుమంచి రాణి పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన శిశువులకు తల్లిపాలు తప్ప వేరే ఎలాంటి ఆహారం ఇవ్వకూడ దన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించాలన్నారు. తల్లిపాలు శిశువుకు సరైన పోషకాహారాన్ని అందిస్తుందని, అలర్జీలు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. తల్లిపాలు తాగే శిశువులు తరుచుగా ఆసుపత్రికి వెళ్లడం కూడా ఉండదన్నారు.

చెన్నూరు: మండలంలోని పొన్నారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ వనజకుమారి, ఉపాధ్యాయురాలు రేవతి, ఏఎన్‌ఎం అనసూర్య పాల్గొన్నారు.

లక్షెట్టిపేటరూరల్: మండలంలోని వెంకట్రావుపేట అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ శారద తల్లిపాల ప్రాముఖ్యం గురించి వివరించారు. బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

తప్పుడు పత్రాలు సృష్టించిన మాజీ సైనికుడిపై ఫిర్యాదు

నస్పూర్, ఆగస్టు 6: పట్టణానికి చెందిన మాజీ సైనికుడు ముద్దమల్ల రమేష్ నస్పూర్ శివారులోని సర్వే నంబరు 119లో భూమిని పొందేందుకు తప్పుడు పత్రాలు సృష్టించినట్లు నిర్ధారణ అయిందని తహసిల్దార్ పిప్పి శ్రీనివాస్ మంగళవారం విలేకరులకు తెలిపారు. దీంతో నస్పూర్ పోలీస్‌లకు ఫిర్యాదు చేసామన్నారు. ఆర్‌సీ నం. బి/నస్పూర్/142/2012న ముద్దమల్ల రమేష్ కల్పిత పత్రాలతో సర్వే నంబరు 119లో ఐదు ఎకరాల భూమి పట్టాను పొందినట్లు తెలిపారు. ప్రొసిడింగ్ మ్యుటేషన్ నం. ఆర్‌ఓఆర్/నస్పూర్/142/2012, పీపీబీ/టీడి నం.686594, ఖాతా నం. 1345 ద్వారా పట్టాను పొందినట్లు తెలిపారు. భూమి పట్టా కోసం సమర్పించిన పత్రాలు కల్పిత పత్రాలుగా తేలడంతో ఆతనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయంపై ఎస్సై సుగుణాకర్‌ను సంప్రదించగా తహసీల్దార్ ఫిర్యాదు మేరకు మద్దమల్ల రమేష్‌పై ఫోర్జరీ, చీటింగ్ కేసునమోదు చేశారు.

భూ ఆక్రమణపై ఫిర్యాదు: కేసు నమోదు

నెన్నెల, ఆగస్టు 6: మండలంలోని గంగారంలో సర్వే నంబరు 49లో తను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసకున్న 5 గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన కుమ్మరి పోచన్న అనే వ్యక్తి ఆక్రమించుకున్నాడని హైదరాబాదుకు చెందిన బోడపాటి శేజల్ మంగళవారం నెన్నెల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భూమి వద్దకు వెళ్లిన తమను అనుచరులతో కలిసి చంపుతామంటూ బెదిరిస్తున్నారని అన్నారు. హద్దురాళ్లను తొలగించి దారిని మూసేశారని చెప్పారు. గతంలో సైతం పోచన్న తనను చంపుతానని, తన జోలికి వస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టిస్తానని బెదిరించాడని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రసాద్ తెలిపారు.

ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



బెల్లంపల్లిలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆర్డీవో, కోటపల్లి మోడల్ స్కూల్‌లో..

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 6: జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవన్‌లో అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి స్వరాష్ట్ర సాధనలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్యదర్శి భూముల రామ్మోహన్, రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు తిరుపతి, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, జిల్లా సభ్యులు రోశయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు.

● జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ చక్రపాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్: జిల్లా కేంద్రంలోని రాముని చెరువు వద్ద ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను వాకర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ మసూద్, ఏఈ రాజేందర్, నాయకులు పాల్గొన్నారు.

దండేపల్లి: దండేపల్లిలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్ల వెంకటేష్‌చారి, రాష్ట్ర కార్యదర్శి చొప్పదండి రమేష్, తాజా మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ కట్కూరి రాజన్న, సంఘం అధ్యక్షుడు నూతల శ్రీకాత్‌చారి, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు చెన్నవేని భానుప్రసాద్ ఉన్నారు.

బెల్లంపల్లి: బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ జక్కుల శ్వేత జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లంపల్లి(తాండూర్): ఎండీపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దివాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా పాల్గొన్నారు.

చెన్నూరు: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను చెన్నూరు పట్టణంలో, మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీవో అజ్మత్ ఆలీ, టైపిస్టు స్వామి, ఫైర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జైపూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, మంతెన లక్ష్మణ్, శీలం వెంకటేష్, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మందమర్రి జీఎం మనోహర్, ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఏఐటీయూ సీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

కోటపల్లి: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు జయశంకర్‌కు నివాళులర్పించగా రాంపూర్ పబ్లిక్ స్కూలులో కరెస్పాండెంట్ విద్యాసాగర్, ప్రిన్సిపాల్ సంతోష్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు.

హాజీపూర్: గుడిపేట 13వ బెటాలియన్‌లో బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసిస్టెంట్ కమాండెంట్ కాళిదాసు పాల్గొన్నారు.

కాసిపేట: మండల కేంద్రంలో ప్రజా సంఘాల నాయకులు, సామాజిక చైతన్యవేదిక సభ్యులు ఘనంగా నిర్వహించారు.

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏరియా జీఎం బి. సంజీవరెడ్డి, ఐఎన్‌టీయూసీ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె వెంకటేశ్వర్‌రెడ్డి, డీజీఎంలు పి అరవిందరావు, ఆనంద్‌కుమార్, చిరంజీవులు, ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

● టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నస్పూర్‌లోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ప్రధాన కార్యదర్శి కె సురేందర్‌రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, కేంద్ర సహాయ కార్యదర్శి పానుగంటి సత్తయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేష్ పాల్గొన్నారు.

లక్షెట్టిపేటరూరల్: లక్షెట్టిపేటలో అంబేద్కర్ యువజన సంఘం, పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించగా సంఘం పట్టణాధ్యక్షుడు తొగరు రాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం ప్రజాయుద్ధ నౌక గద్దర్ వర్ధంతిని నిర్వహించారు. ఆయనకు ఘన నివాళులర్పించారు.

భీమారం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి తహసీల్దార్ సదానందం పూలమాలలు వేసి నివాలులర్పించారు. డిప్యూటి తహసీల్దార్ కృష్ణ, ఆర్ఐ స్రవంతి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కనకలక్ష్మీ, ప్రధానోపాధ్యాయుడు విక్రమ్ పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: పట్టణంలోని రాష్ట్రీయ రహదారి నాలుగు రోడ్ల కూడలి చౌరస్తా వద్ద జయశంకర్ జయంతి వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణాధ్యక్షులు జె రవీందర్, బత్తుల శ్రీనివాస్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. నాయకులు మేడిపల్లి సంపత్, కొంగల తిరుపతిరెడ్డి, బట్టు రాజ్‌కుమార్, రాజశేఖర్, సదానందం తదితరులు పాల్గొన్నారు. టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయంలో జె రవీందర్, మేడిపల్లి సంపత్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రామకృష్ణాపూర్: రామకృష్ణాపూర్ జయశంకర్ చౌరస్తా వద్ద విగ్రహానికి పూల మాలలు వే సి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో అనిల్‌రావు, రేవెల్లి ఓదెలు, జాడి శ్రీనివాస్,రామిడి కుమార్, మొగిలయ్య, అర్ప సతీష్, భూమయ్య, పాల్గొన్నారు.

● క్యాతన్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని వేడుకలను మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కల, వైస్ చైర్ పర్సన్ సాగర్‌రెడ్డి, కమిషనర్ మురళీకృష్ణ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

జయశంకర్ కృషితోనే ప్రత్యేక రాష్ట్రం


మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ బలరాం

శ్రీరాంపూర్: ప్రొఫెసర్ జయశంకర్ కృషితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని సింగరేణి సీఎండీ ఎన్. బలరాం అన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో వేడుకలు నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. జయశంకర్ తొలిదశ ఉద్యమం నుంచి మలిదశ ఉద్యమం వరకు ప్రత్యేక రాష్ట్రం కావాలని జయశంకర్ ఆకాంక్షించారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్‌ప్రసాద్, సింగరేణి డైరెక్టర్లు పాల్గొన్నారు.

జయశంకర్ సేవలు చిరస్మరణీయం

మంచిర్యాల కలెక్టరేట్: తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి కలెక్టర్ పూలమాలలు వేసి నివాలులర్పించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

వ్యక్తి ఆత్మహత్య

హాజీపూర్, ఆగస్టు 6: మండలంలోని ముల్కల్ల గ్రామానికి చెందిన రాగంశెట్టి రాములు (46) మద్యానికి బానిసై మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నట్లు తెలిపారు. అల్లుడు సతీష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు

సంక్షిప్త సమాచారం..

దండేపల్లి: విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చక్కటి విద్యాబోధన అందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బీసగోని శంకర్‌గౌడ్ సూచించారు. మంగళవారం దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన్నారం, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు న్యాస్ సర్వేపై శిక్షణ ఇచ్చారు.

- లక్షెట్టిపేట మున్సిపాలిటి పరిధిలో ఇటిక్యాల గ్రామానికి చెందిన గుండా మల్లికార్జున్ అనే(వాషింగ్టన్ ఆమెరికా) ఎన్ఆర్ఐ దండేపల్లి మండలం గుడిరేవు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ. 20వేల విలువ గల ఆండ్రాయిడ్ టెలివిజన్‌ను బహూకరించారు.

చెన్నూరు: చెన్నూరు మండలంలోని దుగ్నేపల్లి, ఆస్నాద్, అంగ్రాజ్‌పల్లి,నాగాపూర్, కత్తెరసాల, చెల్లాయిపేట, నర్సక్కపేట, ఓత్కులపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం పీఆర్‌టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టె శంకర్, గంగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బిల్లా తిరుపతయ్య, జోడు మధు, వెంకటస్వామి పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: దళితుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని బీజేపీ ఎస్సీ మోర్చా పట్టణాధ్యక్షులు రవీందర్, కుమారస్వామి పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ చంద్రశేకర్‌కు వినతి పత్రం అందించారు.

లక్షెట్టిపేటరూరల్: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం లోకల్ కోర్టు (పరిష్కార వేదిక)ను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని లక్షెట్టిపేట ఏడీఈ ప్రభాకర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 7న జన్నారం సబ్‌స్టేషన్‌లో ఉదయం 10.30 గంటల నుంచిమధ్యాహ్నం 1 గంట వరకు లోకల్ కోర్టు నిర్వహించనున్నట్లు తెలిపారు. దండేపల్లి, లక్షెట్టిపేట, జన్నారం మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు పాల్గొనాలని సూచించారు.

కోటపల్లి: కోటపల్లిలోని రైతు వేదిక వద్ద మండల అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం ఏర్పాటు చేశారు. సంఘం మండల అధ్యక్షుడిగా కుమ్మరి రాజేందర్, ఉపాధ్యక్షులుగా వేముల లక్ష్మణ్, ఆసంపల్లి మోహన్, ప్రధాన కార్యదర్శిగా జిల్లపల్లి సంపత్, కోశాధికారిగా వంశీకృష్ణ, కల్చరల్ అధ్యక్షులుగా రవిచందర్, గౌరవాధ్యక్షులుగా వేముల రాజన్న, సలహాదారులుగా కోండ్ర సురేష్‌ను ఎన్నుకున్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మధు పాల్గొన్నారు.

బెల్లంపల్లి(తాండూర్): తాండూర్ మండలంలోని మేజర్ విద్యుత్‌ను సమస్యను ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డం వినోద్ పరిష్కరించడం హర్షణీయమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నాయకులు మాట్లాడుతూ తాండూర్‌లో రైల్వే ట్రాక్ ఫీడర్ కింది నుంచి వైరు పాడవడంతో విద్యుత్ సమస్య ఏర్పడగా ఈ విషయాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా, మాజీ ఎంపీటీసీ సిరంగిశంకర్ బెల్లంపల్లి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన పెద్దపల్లి ఎంపీ దృష్టికి తీసుకువెళ్లగా ఎంపీ విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారని తెలిపారు. దీంతో రూ.25 లక్షలతో విద్యుత్ అధికారులు పనులను పూర్తి చేశారన్నారు.

జయశంకర్ సేవలు చిరస్మరణీయం

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే


ఆసిఫాబాద్‌లో జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేస్తున్న కలెక్టర్

ఆసిఫాబాద్, ఆగస్టు 6: ఆచార్య ప్రొఫెసర్‌జయశంకర్ సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో మంగళవారం ఏర్పాటు చేసిన జయశంకర్ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఆర్డీవోలు లోకేశ్వర్, సురేష్, ఎస్సీ అభివృద్ధి అధికారి సజీవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ 1934లో జన్మించిన ఆయన రాష్ట్ర సాధన కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లాలోని అధికారులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతిని నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీఎస్పీ సదయ్య, సీఐ సతీష్, ఆర్ఐ అడ్మిన్ పెద్దయ్య, అంజన్న, డీపీఓ ఏవో శ్రీనివాస్, ఎస్సై పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్: ఆసిఫాబాద్‌లోని విలీన విద్యాకేంద్రంలో జిల్లాలోని విలీన విద్యారిసోర్స్ పర్సన్ సమావేశం నిర్వహించారు. మొదట ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుకర్, పరీక్షల సహాయ కమీషన్ ఉదయ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు కరుణాగౌడ్, రమేష్, సుమతి, సిరాజ్, వెంకటేష్, భాస్కర్‌చారి, సురేష్‌చారి, పోచ్చు, వినోద్, రాజేశ్వర్, సిరాజుల్‌హక్, నర్సయ్య, మధుకర్, వెంకటేష్, వెంకన్న, కనకమ్మ, పద్మ, సత్తమ్మ, సుమతి తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి నాగరాజు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ కార్యాలయంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్త సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రిటైర్ ఎంప్లాయీస్ యూనియన్ భవన్‌లో అధ్యక్షుడు జయదేవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సేవలు మరువలేనివన్నారు. తహసీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డి.జనార్ధన్, ఎం.రాజేశ్వర్, డాక్టర్ దేవేందర్, వెంకటేశం, కృష్ణవేణి, రోజిమేరి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి టి దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: మండల కేంద్రంలో జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోలేటి జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీఎం రవి ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర ఎంతో కీలకంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఎస్‌ఓటు జీఎం ఎం నరేందర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాంమోహన్‌రావు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకరమ్మ జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాలులర్పించారు. స్థానిక ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రకాష్ ఆధ్వర్యంలో జయంతిని నిర్వహిచారు.

కెరమెరి: మండల పరిషత్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం పలువురు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అంజద్‌పాషా, సూపరింటెండెంట్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


కాగజ్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది

బెజ్జూరు: తహసీల్దార్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భూమేశ్వర్, నయబ్ తహసీల్దార్ భీమ్లా నాయక్, సీనియర్ అసి స్టెంట్ అచ్యుత్‌రావు, జూని యర్ అసిస్టెంట్ జావీద్, రికార్డు అసిస్టెంట్ శ్రీహరి, అటెండర్ కృష్ణమూర్తి, సిబ్బంది ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

జైనూర్: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో జయశంకర్ జయంతిని నిర్వహించారు. అంతకు ముందు మాజీ సర్పంచ్ మడావి భీంరావ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇంతీయాజ్‌లాల, సీనియర్ నాయకుడు మేస్రాం అంబాజీ, మాజీ సర్పంచులుభీంరావ్, కుంర శ్యాంరావ్ పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంగళవారం వేర్వేరుగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నస్రుల్లాఖాన్, తహసీల్దార్ రియాజ్ అలీ, ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, అధ్యాపకులు చంద్రయ్య, నాయకులు నారాయణ, ప్రశాంత్, సుధాకర్, దాదాజీ తదితరులు పాల్గొన్నారు.


రెబ్బెన జీఎం కార్యాలయంలో పూలమాల వేస్తున్న జీఎం రవిప్రసాద్


కెరమెరిలో..

నిధులు మంజూరు చేయాలి

సిర్పూర్(యు), ఆగస్టు 6: మండలంలోని బండేయేర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ఆదివాసీ గ్రామాలకు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మిని కోరినట్లు వీటీడీఏ మండల చైర్మన్ కుమ్ర భీంరావు తెలిపారు. బండేయేర్ నుంచి రుద్రకాస వరకు, బండేయేర్ నుంచి కుండాయ్ జలపాతం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరామని తెలిపారు.

గుట్ట భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలి

జైనూర్, ఆగస్టు6: గుట్ట భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలని మండలంలోని అడ్డెసర్ వడ్డెర్‌గూడ వాసులు మంగళవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. తమ గ్రామానికి ఎదురుగా గుట్ట భమి సుమారు 10 నుండి 12 ఎకరాల భుమి ఆక్రమణకు గురవుతుందని, చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. కార్యక్రమంలో పవార్ చందు పటేల్, జాదవ్ రాజ్‌కుమార్, జాదవ్ వెంకటి, జువారె సుభాష్, పవార్ మారుతి, పవార్ గోపాల్, జాదవ్ సంబాజీ పాల్గొన్నారు.

వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు

భీమిని, ఆగస్టు 6: బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తాండూర్ సీఐ కుమారస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికల భద్రతే పోలీసుల లక్ష్యమన్నారు. పాఠశాలలో కానీ, బయట ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, ఇబ్బందికరంగా మాట్లాడినా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100,181 కు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు చిన్నచిన్న విషయాలకు ఆవేదనకు గురికాకుండా మంచి ఆలోచనలతో చదువకోవాలని సూచించారు. ఆ కార్యక్రమంలో ఎస్సై విజయ్ కుమార్, ప్రత్యేకాధికారి కవిత పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

భీమిని, ఆగస్టు 6: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన పేద వారికి తెల్ల రేషన్ కార్డు, ఇంటి స్థలంలో పాటూ నిర్మాణానికి 10 లక్షల ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతపురి బాపురావు, రమాదేవి, సుగుణ, లక్ష్మయ్య, భీమయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు రేకులు అందజేత

భీమిని, ఆగస్టు 6 : మే నెలలో ఈదురు గాలులకు ఇంటి పై కప్పు లేచిపోవడంతో బాధితులకు ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం కాంగ్రేస్ నాయకులు బాధిత కుటుంబాలకు 50 రేకులను వారి స్వగ్రామానికి తీసుకొని వచ్చి అందజేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో వీటిని అందజేసారు. ఈ సందర్భంగా బాధితులు కాంగ్రేస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవరపు నర్సింగరావు, మండల కాంగ్రేస్ అధ్యక్షుడు గాదం లక్ష్మీనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ గడ్డం మహేశ్వర్ గౌడ్, మాజీ సర్పంచు ఎల్లాగౌడ్, కర్నె శ్రీనివాస్ రామాంజనేయులు, దశరథ్, శేఖర్, జగదీష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో ప్రజల ఇబ్బందులు

బెల్లంపల్లి, ఆగస్టు 6: విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని టీఎస్‌టీయూసీ నాయకులు మణిరాంసింగ్, గోగర్ల శంకర్ పేర్కొన్నారు. మంగళవారం బెల్లంపల్లిలోని యూనియన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హనుమాన్ బస్తీ, కన్నాల బస్తీ, టేకులబస్తీ, బెల్లంపల్లి బస్తీల్లో సింగరేణి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి ఐదు నెలలు గడుస్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. దీంతో వర్షాకాలం కావడంతో కాలనీల్లో అంధకారం నెలకొంటుందని, దీంతో కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. 76 జీవో ద్వారా ఎవరి క్వార్టర్లను వారికి ఇచ్చిన తర్వాత తమకు పనిలేదన్నట్లు సింగరేణి ట్రాన్స్‌ఫార్మర్‌లను తొలగించడం సరైంది కాదన్నారు. వెంటనే సింగరేణి యాజమాన్యం స్పందించి నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించాలని కోరారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో మాట్లాడి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో నాయకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కనువిందు చేస్తున్న జలపాతం


జలపాతం వద్ద యువకుల కేరింతలు

బెజ్జూరు, ఆగస్టు 6: మండలంలోని రేచిని సమీపంలో తెల్లరాళ్లగుట్ట అటవీ ప్రాంతంలో ఉన్న సమ్మక్క - సారాలమ్మ జలపాతం కనువిందు చేస్తోంది. యేటా వర్షాకాలంలో కొండపై నుంచి జాలు వారుతున్న నీటి అందాలు కనువిందు చేస్తున్నాయి. వర్షాలు కురుస్తుండడంతో జలపాతం జాలువారుతోంది. దీంతో మంగళవారం చుట్టుపక్కల ప్రాంతాల యువకులు తరలి వచ్చి జలపాతం అందాలను వీక్షించారు.

పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి


నిరసన తెలియజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆసిఫాబాద్, ఆగస్టు 6: గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని టీఎమ్మార్పీఎస్ నాయకులు రవి కోరారు. ఆసిఫాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం పారిశుధ్య కార్మికులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్నారని, చాలిచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వెంటనే వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్, నరేష్, రాజు, హరీష్, రాజు, సమ్మయ్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల జిల్లా వార్తలు


బుధవారం 7 ఆగస్టు 2024

షెడ్యూల్ కులాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్


మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 6: షెడ్యూల్ కులాల అభివృద్ధికి ప్రత్యేక చర్య లు తీసుకుంటామని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో షెడ్యూల్ కులాలకు చెందిన వారు 25 శాతం జనాభా ఉందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ 23 వసతి గృహాల్లో 2078 మందికి వసతి కల్పించడం జరుగుతుందన్నారు. అధికారులు జిల్లా జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. షెడ్యూల్ కులాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సదుపాయం కల్పించి ఆర్థిక చేయూతనం దిస్తుందన్నారు. జిల్లాలో దాదాపు 10 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళ్లో 3,149 మంది ఎస్సీలు ఉన్నారని, వారికి రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తున్నామన్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే నగదును అర్హత గల వారికి త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎస్సీల భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాతీయ కమిషన్ సంచాలకులు సునీల్‌కుమార్‌బాబు, రీసర్చ్ అధికారి వరప్రసాద్, కలెక్టర్ కుమార్ దీపక్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్‌కుమార్, అదనపు కలెక్టర్ మోతిలాల్, డీటీడీవో గంగారాం, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రవీందర్‌రెడ్డి, ఈడీ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● జిల్లాలో ఎస్సీ, ఎస్టీల భూములు అన్యాక్రాంతం అవుతున్నాయన్న విషయం తన దృష్టికి వచ్చిందని, ఇందుకు ప్రత్యేక చర్యలు తీసుకుని దళితుల భూములు అన్యాక్రాంతం కాకుండా చూసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రత్యేక ప్రణాళిక ప్రకారం కృషి చేస్తానని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఇక ఐక్యపోరు



- బొగ్గు బ్లాకుల వేలాన్ని వ్యతిరేకిస్తూ రేపటి నుంచి ప్రత్యేక కార్యాచరణ
- సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక సన్నద్ధం
- కోల్‌బెల్ట్ వ్యాప్తంగా ధర్నాలతో నిరసన

మంచిర్యాల, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): సింగరేణి బొగ్గు గనులను వేలం నుంచి కాపాడేందుకు కార్మిక సంఘాల ఐక్య వేదిక సన్నద్ధం అవుతోంది. ఈ మేరకు హైదరాబాద్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ డిక్లరేషన్ ను పురస్కరించుకొని హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ, టీఎస్‌యూఎస్, ఐఎఫ్‌టీయూ (ఎస్‌వీ), ఏఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో నిరసనలు చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించారు. 'తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాకులను సింగ రేణికే కేటాయిం చాలి.. కేంద్ర ప్రభు త్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించండి' నినాదంతో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధపడుతోం ది. సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయడం ద్వారా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనలు ఉధృతం చేసే క్రమంలో ప్రత్యేక కార్యాచరణ ఏర్పా టు చేసినట్లు కార్మిక సంఘాల నేతలు చెబుతున్నా రు. బొగ్గు బ్లాకుల వేలంతో సింగరేణి ప్రైవేటీ కరణ అవు తుందని, తద్వారా సంస్థ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తుందని వేదిక నాయకులు ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే వ్యక్తులకు సంస్థ ను అప్పగించే కుట్రలు జరుగుతున్నాయని, తద్వారా సంస్థ బలహీనంగా తయారై మూతపడే పరిస్థితి వస్తుం దని ఆందోళన వ్యక్తం చేస్తోంది. కేంద్రం వేలానికి పెట్టిన బొగ్గు బ్లాకుల్లో జిల్లాలోని మందమర్రి ఏరియా లోని శ్రావణపల్లి గని కూడా ఉంది.


ధర్నాలు, రిలే దీక్షలతో నిరసన..

సింగరేణి వ్యాప్తంగా చేపట్టనున్న ఆందోళనల్లో భాగంగా ధర్నాలు చేపట్టనున్నారు. ఈ నెల 8న కొత్తగూడెంలోని సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా, 9న మణుగూరు, 12న భూపాలపల్లి, 14న గోదావరిఖనిలోనిఇ ఆర్జీ-1 వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు వేదిక పిలుపునిచ్చింది. అలాగే ఈ నెల 21న ఛలో కొత్తగూడెం పేరుతో సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టడం ద్వారా నిరసన కార్యక్రమాలకు ముగింపు పలుక నున్నారు.

సింగరేణి మనుగడ కోసం పోరాటాలు

వేలంతో సింగరేణి బొగ్గు బ్లాకులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉండటంతో జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా పోరాటాలు చేసేందుకు పిలుపునిచ్చారు. గత నెలలో సీపీఎం (ఎల్) ఆధ్వర్యంలో బెల్లంపల్లి నుంచి కొత్తగూడెం వరకు సింగరేణి పరిరక్షణ బస్సుయాత్ర చేపట్టగా, ప్రస్తుతం ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. సింగరేణిని ప్రైవేటీకరించడం వల్ల పర్మినెంట్ కార్మికుల సంఖ్య తగ్గి, ప్రైవేటు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పెరిగే ప్రమాదం ఉంది. తద్వారా సంస్థ పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లనుండటతో దాన్ని నివారించే ప్రయత్నంలో భాగంగా జాతీయ కార్మిక సంఘాలు ప్రత్యేక కార్యాచరణను తెరపైకి తెచ్చారు. ఇందులో భాగంగా కార్మికులను చైతన్యపర్చి సింగరేణి సంస్థను కాపాడే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు నాయకులు చెబుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణికి చెందిన కొత్తగూడెం సత్తుపల్లి బ్లాకుతోపాటు ఎల్లందులోని కోయగూడెం బ్లాకును ఇప్పటికే ప్రైవేటు సంస్థలకు అప్పగించడం ద్వారా ప్రైవేటీకరణకు తెరతీశారు. సత్తుపల్లి బ్లాకును అవంతి కంపెనీకి అప్పగించగా, డంపింగ్ సమస్య తలెత్తడంతో ఉత్పత్తికి ఆటంకాలు ఎదురవుతున్నాయి. అలాగే కోయగూడెం బ్లాకును గిరిజనులకు కేటాయించాల్సి ఉండగా, దాని విషయంలోనూ ఆందోళనలు జరుగుతున్నాయి.

ధర్నాలను జయప్రదం చేయాలి.. : రియాజ్ అహ్మద్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి



సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేస్తే సంస్థ పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయే అవకాశం ఉంది. ఇది సంస్థ మనుగడకు, కార్మికులకు తీవ్రనష్టం కలిగిస్తుంది. యువతకు ఉపాధి దూరమవుతుంది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు కార్మికులు, యువత కలిసివచ్చి ధర్నాలను జయప్రదం చేయాలి.

రక్తదానం చేయండి

బెల్లంపల్లి(తాండూర్), ఆగస్టు 6: తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఈ నెల 9న మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని తాండూర్ తహసీల్దార్ ఇమ్రాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 60 సంవత్సరాల వారు రక్తదానం చేయాలని, రక్తదానం చేసే వారి కోసం తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివరాలకు 7569450623, 8099956007లో సంప్రదించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

జైపూర్, ఆగస్టు 6: మండలంలోని టేకుమట్ల గ్రామంలో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో యువకునికి తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం శెట్‌పల్లి గ్రామానికి చెందిన రేవెల్లి శ్రీకాంత్ ద్విచక్రవాహనంపై మంగళవారం పని నిమిత్తం మంచిర్యాలకు వెళ్తుండగా టేకుమట్ల గ్రామంలో రోడ్డుపై ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ద్విచక్రవాహనంతో ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే మంచిర్యాలలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. శ్రీకాంత్ మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సెమినార్‌ను విజయవంతం చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 6: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సందర్భంగా ఈ నెల 8న జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్టు హాలులో జరిగే ఆదివాసీ గోడు సెమినార్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాగాల రాజన్న, ప్రధాన కార్యదర్శి ఎర్మ పున్నం పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్టు హాలులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం కొంత మంది పోడు దారులకు హక్కు పత్రాలు ఇచ్చినా అటవీ అధికారులు పంటలను వేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఆదివాసీ గూడాల్లో సరైన విద్య, వైద్యం, కరెంటు, నీటి సదుపాయం లేదన్నారు. ప్రభుత్వాలు ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సెమినార్‌కు జిల్లాలోని ఆదివాసీలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు గోపఅల్, మల్లేష్, జయ, సమ్మక్క, కవిత, దుర్గ, లక్ష్మయ్య, వెంకటేష్, పద్మ, లస్మయ్య పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

జన్నారం, ఆగస్టు 6: ప్రతీ ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని కవ్వాల డిప్యూటి రేంజ్ ఆఫీసర్ హేమలత అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా మంగళవారం కవ్వాల జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్లపర్యావరణానికి ఎంతో ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్రతీఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, అటవీ అధికారులు రాజేశ్వర్, అమృతరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి

కన్నెపల్లి, ఆగస్టు 6: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలని తాండూర్ సీఐ కుమారస్వామి పేర్కొన్నారు. మంగళవారం జన్కాపూర్ గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో చదువుకుంటే మంచి స్థాయికి చేరుకుంటారన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రహరీ కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ గంగారాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ కుమారస్వామి

వేమనపల్లి: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ పేర్కొన్నారు. మంగళవారం వేమనపల్లిలోని ఆశ్రమ పాఠశాలలో ప్రహరీ కమిటీ (యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కమిటీ)ని ఏర్పాటు చేశారు. డ్రగ్స్ ఎన్ని రకాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ బారిన పడిన విద్యార్థులను గుర్తించడం ఎలా తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

చెన్నూరు, ఆగస్టు 6: ఎన్నో ఏళ్ల పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారిని ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ఇన్‌చార్జ్ తగరం మధురాజ్, రాష్ట్ర కార్యదర్శి వడ్లకొండ పర్వతాలు పేర్కొన్నారు. మంగళవారం చెన్నూరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేసి నెలకు రూ. 60 వేల వేతనం చెల్లించాలని, ప్రమాదవశాత్తూ మృతిచెందితే రూ. 50 వేలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. అసైన్డ్ భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలను ఇవ్వాలని కోరారు. సమావేశంలో తగరం అశోక్, శ్రావణ్, శ్యామ్, ప్రశాంత్, మల్లేష్, వెంకట్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులకు ప్రశంసలు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 6: రామగుండం కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో హత్యకేసుల్లో నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడేందుకు కృషి చేసిన పోలీస్ అధికారులకు మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్, మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, శ్రీరాంపూర్ సీఐ మోహన్ ఉన్నారు. రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు పొందిన ఈ అధికారులకు ఆయా పోలీస్ స్టేషన్లలోని సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నస్పూర్, ఆగస్టు 6: శాలివాహన పవర్ ప్లాంట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం నస్పూర్‌కు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌ను శాలివాహన ప్రాజెక్టు కార్మికులు, నాయకులు సీసీసీ సింగరేణి అతిథి గృహం వద్ద కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు కార్మికులు, నాయకులు సమస్యలను విన్నవించారు. పాత మంచిర్యాలలోని శాలివాహన విద్యుత్ ప్రాజెక్టు మూసివేసి 20 నెలలు కావస్తుందన్నారు. కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్లాంట్ నిర్మాణ సమయంలో దళితుల దగ్గర భూములు తీసుకుని ప్రస్తుతం ప్లాంట్‌ను మూసివేసి దళిత కుటుంబాలను రోడ్డున పడేసిందన్నారు. కార్యక్రమంలో భారతీయ మజ్దూర్ సంఘం జిల్లా కార్యదర్శి మద్దూరి రాజుయాదవ్, కార్మిక సంఘం అధ్యక్షుడు కుంటాల శంకర్, కార్యదర్శి నిమ్మరాజుల సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

● ఓసీ నిర్వాసితులకు న్యాయం చేయాలి

నస్పూర్ పట్టణంలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్టు ముంపులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాంచందర్‌ను మంగళవారం స్థానిక సింగరేణి అతిథి గృహంలో బీజేపీ పట్టణ నాయకులు కలిసి విన్నవించారు. తాళ్ళపల్లి, సింగపూర్ గ్రామాల నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి కుర్ర చక్రవర్తి పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం- పచ్చదనం' పకడ్బందీగా నిర్వహించాలి

బెల్లంపల్లి, ఆగస్టు 6: స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ శ్రీపాద రామేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పచ్చదనం, స్వచ్ఛదనం కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. కార్యక్రమం నిరంతరం కొనసాగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్వేత, కమీషనర్ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

చెన్నూరు: మండలంలోని లింగంపల్లి, కాచన్‌పల్లి, అంగ్రాజ్‌పల్లి, ఒత్కులపల్లి, ఆస్నాద, చాకెపల్లి గ్రామాల్లో రెండోరోజు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు కొనసాగాయి. డ్రైడే నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. కుండీలు, కూలర్లు, టైర్లలో ఉన్న నీటిని పారబోశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజ్మత్ అలీ, పంచాయతీకార్యదర్శులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మండలంలోని పొన్నారం, మామిడిగట్టు, సారంగపల్లి, ఆదిల్‌పేట గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి అనిత ఆధ్వర్యంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, సిబ్బంది సునీత, రమ్య తదితరులు పాల్గొన్నారు.


బెల్లంపల్లిలో మాట్లాడుతున్న జాయింట్ డైరెక్టర్ రామేశ్వర్

నస్పూర్: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వార్డుల్లోని ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేయడంతో పాటు మొక్కల పంపిణీ, నాటే కార్యక్రమాలను నిర్వహించారు. 6, 7, 10, 13, 23, వార్డుల్లో మొక్కలను నాటడడంతో పాటు ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత, కమిషనర్ చిట్యాల సతీష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనలను కాపాడుతుందని నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సురిమిళ్ల వేణు, మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ అన్నారు. శ్రీరాంపూర్‌లోని 16వ వార్డులో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఏర్పాటు చేయగా, వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అనంతరం ఎయిమ్స్ పాఠశాల ఉపాధ్యాయు లు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు వార్డులో ఇళ్లిళ్లూ తిరుగుతూ పచ్చదనం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కౌన్సిలర్ లావణ్య-దేవేందర్, ఎయిమ్స్ పాఠశాల కరస్పాండెంట్ మైదం రామకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్/బెల్లంపల్లి: స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని మున్సిపల్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీపాదరామేశ్వర్‌రావు అన్నారు. క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ మురళికృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్‌చైర్‌పర్సన్ విద్యాసాగర్‌రెడ్డి, మేనేజర్, రెవెన్యూ అధికారి, సానిటరీ ఇన్స్పెక్టర్, ఆయా విభాగాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

దండేపల్లి, ఆగస్టు 6: ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో దండేపల్లిలో ఈనెల 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని మండల ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. దండేపల్లిలో మంగళవారం ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లి కార్యక్రమ ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు శ్రీనివాస్, చిన్నయ్య, కిషన్, అర్జున్, సుంగు, జలపతి, ఎల్లయ్య, చందు, పాల్గొన్నారు.

కోటపల్లి: ఈ నెల 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు జేక శేఖర్, దుగునే జైలు అన్నారు. మంగళవారం జిల్లా డీటీడీవో మడావి గంగారాం ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాంతయ్య, వెంకటేష్, శేఖర్, చెన్నూరు, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాల ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

దండేపల్లి,ఆగస్టు 6: మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన దావుల రంగాజీ(34) అనే యువకుడు మద్యం మత్తులో ఆదివారం పురుగులమందు తాగి ఆత్మహత్నాయత్నానికి పాల్పడగా చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందాడు. దండేపల్లి ఎస్సై ఉదయ్‌కిరణ్, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం.. రంగాజీ కొంతకాలంగా మద్యానికి బానిసై ఇంట్లో విచిత్రంగా ప్రవర్తిస్తుండేవాడు. ఆదివారం ఇంటి సమీపంలో మద్యంమత్తులో పురుగుల తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు అతనిని లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ఉదయ్‌కిరణ్ వెల్లడించారు.